ప్రభాతనవ

SINGIDI | తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

మంగళవారం 8 సెప్టెంబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 83 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

## భగ్గుమన్న చమురు ధరలు!

**హర్మ్యూజ్ జలసంధిలో మళ్లీ ఉద్రిక్తత**


**భారీగా తగ్గిన నౌకల రాకపోకలు**

పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య నౌకలపై పరస్పర దాడులు జరగడంతో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. అంతర్జాతీయ చమురు రవాణాలో కీలకమైన హర్మ్యూజ్ జలసంధి సమీపంలో చోటుచేసుకున్న ఈ పరిణామాలతో సరఫరాకు దీర్ఘకాలిక అంతరాయం కలుగుతుందన్న భయాలు మార్కెట్లను కుదిపేస్తున్నాయి.

**న్యూఢిల్లీ (సింగిడి)**



2



2

## మెక్సికోలో ఘోర ప్రమాదం

**ఓ మతపరమైన వేడుకలో పేలుడు**

**10 మంది మృతి , 64 మందికి గాయాలు**



## అసెంబ్లీ వద్ద రచ్చ..

### సమావేశాల ప్రారంభానికి ముందు ఉద్రిక్తత

**హామీల అమలుపై బీఆర్ఎస్ నేతల నిరసన**

**నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి నేతలు**

**నినాదాలు, ప్లకార్డులతో మూకుమ్మడి నిరసన**

**పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం, తోపులాట**

**అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద హరీశ్‌రావును అరెస్ట్**

**మరింతగా నెలకొన్న ఉద్రిక్త వాతావరణం**

**పోలీసులతో వాగ్వాదంలో కేటీఆర్‌కు గాయాలు**

**పోలీసుల తీరుపై తీవ్ర స్థాయిలో కేటీఆర్ ఆగ్రహం**

**తోపులాటలో గాయపడ్డ మహిళా ఎమ్మెల్యేలు**

2



## ఇది శాసనసభ కాదు.. కౌరవసభ

**సీఎం రేవంత్ సారీ చెప్పాలి**

**రేవంత్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్**

**టీషర్టులతో మీరు పార్లమెంట్‌కు వెళ్తారు**

**మేము టీషర్టులతో అసెంబ్లీకి రాకూడదా**

**పోలీసుల అభ్యంతరంపై హరీశ్‌రావు**

**ఇది ముమ్మాటికీ దుశ్శాసన సభ..**

**మహిళా నేతల జుట్టు పట్టుకుని ఈడ్చేస్తారా**

**శాంతియుతంగా నిరసనపై ఉక్కుపాదమా!**

**ఈ దాడి వెనుక రేవంత్ రెడ్డి కుట్ర ఉంది**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



2

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన హరీశ్‌రావు, ప్రస్తుత శాసనసభ ప్రజాస్వామ్యబద్ధంగా నడవడం లేదని, అది కౌరవ సభను తలపిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ చరిత్రలోనే ఈరోజు అత్యంత నల్లని రోజుగా మిగిలిపోతుందని, ప్రజా సమస్యలను లేవనెత్తుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను దుర్మార్గంగా ప్రయోగిస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద బీఆర్ఎస్ సభ్యులు, పోలీసుల మధ్య వాగ్వాదంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. నినాదాలతో కూడిన టీషర్టులతో రావొద్దని బీఆర్ఎస్ సభ్యులను పోలీసులు అడ్డుకున్నారు.

**హైదరాబాద్,సెప్టెంబర్7 (సింగిడి)**

## పోలీస్‌ను వాడితే...

# నెక్స్ట్ పదవి ఊస్టే

### ప్రజాప్రతినిధులకు చేదు వార్త..

### ఇది గతం చెబుతున్న నిజం

**ఆర్భాటం కోసం నాయకులు ఆరాటం.. ప్రజల్లో అభాసుపాలవుతున్న వైనం**

*అధికారం వచ్చిందంటే చాలు.. హంగూ ఆర్భాటం పెరగాలి.. తమ మాటే చెల్లాలి.. తమకు ఎదురు చెప్పేవారిని కట్టడి చేయాలనే ధోరణి కొందరు ప్రజాప్రతినిధుల్లో కనిపిస్తుంటుంది.ఈ క్రమంలో పోలీసు వ్యవస్థను తమ రాజకీయ అవసరాలకు ఉపయోగించుకోవడం మొదలైతే...అక్కడి నుంచే అసలు సమస్య మొదలవుతుంది. డాబూ, దర్పం ప్రదర్శిస్తున్నదెవరు..., తమకోసం పనిచేస్తున్నదెవరు... ఇలా ప్రజలు అన్ని గమనించే నిర్ణయాలు తీసుకుంటారు. ఇదే చరిత్ర.*

(మోహన్ పూసాల)

ఎంపీ, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అధికార బలం మరింత పెరుగుతుంది. దీంతో కొందరు నాయకులు తమ చుట్టూ ఉన్న వ్యవస్థను తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తారనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా పోలీసు అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు పెంచి.. తమకు అనుకూలంగా వ్యవహరించేలా చూడటం, ప్రత్యర్థులపై కేసులు పెట్టించడం, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేయడం వంటి ఆరోపణలు అప్పుడప్పుడు వినిపిస్తూనే ఉంటాయి.

### ప్రజలు అన్నీ గమనిస్తారు.

అధికారంలో ఉన్నంతకాలం ఇవన్నీ తమకు రాజకీయంగా ఉపయోగపడుతున్నట్లు కనిపించవచ్చు.కానీ ప్రజలు అన్నింటినీ గమనిస్తూనే ఉంటారు. పోలీసు బలంతో ప్రత్యర్థిని భయపెట్టవచ్చు.. కానీ ఓటరును శాశ్వతంగా భయపెట్టలేరన్నది గత రాజకీయ పరిణామాలు చెబుతున్న పాఠం. పోలీసులు ప్రజల కోసం పనిచేయాల్సిన వ్యవస్థ. చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత వారిది. అలాంటి వ్యవస్థ రాజకీయ నాయకుల వ్యక్తిగత ప్రభావానికి లోబడితే.. దాని ప్రభావం చివరకు పోలీసుల ప్రతిష్ఠపైనే కాదు.. ప్రభుత్వ ప్రతిష్ఠపైనా పడుతుంది.

**ఖద్దరు క్రీ(నీ)డలో ఖాకీలు-3**



### కేసులు పెట్టిస్తే భయమా..

ప్రతిపక్షాలకు చెందిన వారిపై పోలీసు కేసులు, అరెస్టులు.. అధికార పార్టీకి చెందిన వారికి మాత్రం వెసులుబాటు.. అనే భావన ప్రజల్లో ఏర్పడితే ప్రభుత్వంపై నమ్మకం దెబ్బతినే అవకాశం ఉంది. అంతేకాదు.. స్థానికంగా చిన్నచిన్న రాజకీయ వివాదాల్లో కూడా పోలీసులను జోక్యం చేసుకునేలా చేయడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేస్తుంది.నాయకుడికి పోలీసులు అనుకూలంగా ఉన్నారని భావించడం వేరు.. పోలీసు వ్యవస్థ మొత్తాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం వేరు. ఈ తేడాను గుర్తించకపోతే.. అధికారం ఉన్నప్పుడు చప్పట్లు కొట్టినవారే, అధికారం పోయిన తర్వాత ప్రశ్నించే పరిస్థితి రావచ్చు.

### ఓట్లప్పుడు బేరీజు

అధికారంలో ఉన్నప్పుడు జరిగే ప్రతి పరిణామానికి వెంటనే రాజకీయ మూల్యం చెల్లించాల్సిన అవసరం ఉండకపోవచ్చు. కానీ ఎన్నికల సమయంలో మాత్రం ప్రజలు తమ దగ్గర ఉన్న అన్ని అనుభవాలను బేరీజు వేసుకుంటారు. గతంలో ఓటమి పాలైన కొందరు ప్రజాప్రతినిధుల విషయంలోనూ అధికార దుర్వినియోగం, పోలీసులపై రాజకీయ ...మిగతా 2లో

**జంగల్‌లోని అన్నలనే పట్టగలిగినోళ్ళు .. గీళ్ళను పట్టలేరా...??**

**తరువాయి సంచికలో..!**



### స్పీకర్‌పై తాతా మధు

# అనుచిత వ్యాఖ్యలు!

**వ్యాఖ్యలతో అసెంబ్లీలో రాజకీయ దుమారం**

**కంటతడి పెట్టుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్**

**మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందే**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో రాజకీయ దుమారం నెలకొంది. మరోవైపు మంత్రి సీతక్క భావోద్వేగానికి గురికాగా, స్పీకర్ గడ్డం ప్రసాద్ కూడా సభలోనే కన్నీళ్లు పెట్టుకున్నారు.

**హైదరాబాద్,సెప్టెంబర్7 (సింగిడి):**



2

## కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

### బీజేపీ వ్యతిరేక ఓట్లపై ప్రత్యేక నిఘా

**కొడంగల్‌లో 81 వేల ఓట్లు గల్లంతు.. పేదలు, గిరిజనుల ఓట్లపైనా కుట్ర**

**దీనిపై లౌకిక శక్తులు ఏకం కావాలి.. సర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు.

2

**హైదరాబాద్, సెప్టెంబర్7 (సింగిడి)**

### 22ఏ పేరుతో సాగుతున్న

## భూదందా

**భూదందా వెనుక పొంగులేటి**

**వేల కోట్లు కొల్లగొడుతున్న మంత్రి**

**సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**

**బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

రాష్ట్రంలో సెక్షన్ 22ఏ నిషిద్ధ భూముల పేరుతో సాగుతున్న భారీ భూదందా వెనుక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హస్తముందని, ఈ అక్రమాల ద్వారా ఆయన వేల కోట్ల రూపాయలు వెనకేస్తున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.

**-హైదరాబాద్,సెప్టెంబర్7 (సింగిడి)**

2

### నిషేధిత భూములు 22ఏ జాబితాపై

## సభలో రగడ

**ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు**

**ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభలో బీజేపీ నినాదాలు**

**22ఏ అంశంపై చర్చకు పూర్తిగా సిద్ధంగా ఉన్నాం**

**22ఏ జాబితాపై మంత్రి శ్రీధర్ బాబు వివరణ**

**బోనాల నాటికి ఇందిరమ్మ ఇళ్లు పూర్తి: పొంగులేటి**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే నిషేధిత భూములు 22ఏ జాబితా వ్యవహారంపై సభలో రగడ మొదలైంది. 22A నిషేధిత భూముల నిబంధన కింద ప్రైవేట్ భూముల నమోదుపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ ఎమ్మెల్యేలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభలో నినాదాలు చేశారు.

**-హైదరాబాద్,సెప్టెంబర్7 (సింగిడి)**

## స్వర్ణాంధ్ర విజన్-2047తో ముందుకు

### విజన్‌ను క్షేత్రస్థాయిలో అమలు చేద్దాం

**రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం**

**కార్యకర్త బలంగా ఉంటేనే పార్టీకి బలం**

**టెక్నాలజీతో వందేళ్ల పనిని పదేళ్లలోనే**

**వైసీపీది ఉగ్రవాదుల తరహా పాలిటిక్స్**

**ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

**లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో నేతలకు దిశానిర్దేశం**



2

తెలుగుదేశం పార్టీ నిర్వహించిన లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు కీలక దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల రాజకీయ, ఆర్థిక సాధికారతకు క షి చేయాలని, అదే సమయంలో స్వర్ణాంధ్ర విజన్-2047ను క్షేత్రస్థాయిలో అమలు చేసి రాష్ట్రాన్ని అభివ ద్ధి పథంలో నడిపించాలని స్పష్టం చేశారు.

**అమరావతి,సెప్టెంబర్7 (సింగిడి)**

### బిఆర్ఎస్ ఆందోళనకు

# ఆల్ఫోర్స్ సాయం

### బస్సులు, విద్యార్థులను పంపిన నరేందర్ రెడ్డి

**రాజకీయ వర్గాల్లో కలకలం... కాంగ్రెస్‌కు హ్యాండిచ్చినట్టేనా..?**

*కరీంనగర్ జిల్లా కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ నిర్వహించిన ఆందోళనకు కాంగ్రెస్ నాయకుడే సహాయం చేసినట్లయింది. మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా పోటీ చేసిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఈ సభకు బస్సులతో పాటు విద్యార్థులను కూడా భారీగా పంపారంటూ కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు అందినట్లు విశ్వసనీయ సమాచారం.*

(స్టేట్ బ్యూరో - సింగిడి)



కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో యువ సమరభేరి పేరిట బిఆర్ఎస్ భారీ సభ నిర్వహించింది. మాజీ మంత్రి,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సభకు హాజరై ప్రసంగించారు. నిరుద్యోగం, ఉద్యోగం, జాబ్ నోటిఫికేషన్స్ తదితర అంశాలపై ఆయన ప్రసంగానికి గాను పెద్ద సంఖ్యలో యువత హాజరైంది. అయితే మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి, హోరాహోరీగా పోరాడి, భారీ ఎత్తున డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ కూడా ఓడిపోయిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి... ఈ సభకు బస్సులు అరేంజ్ చేయడం, విద్యార్థులను పంపించడం కాంగ్రెస్ నాయకులను ఆందోళనకు గురిచేసింది. దీంతో సమావేశ వీడియోలు,బస్సుల వీడియోలు అధిష్టానానికి పంపినట్లు సమాచారం. ఇక ఇది ఏ దిశగా దారితీసే అవకాశం ఉంది వేచి చూడాలి.



2

### తాతా మధును

## బర్తరఫ్ చేయాలి

**స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు**

**కేసీఆర్ క్షమాపణ చెప్పాలి: ఏలేటి**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్టుగా భావిస్తున్న వ్యాఖ్యలు శాసనసభ వేదికగా తీవ్ర దుమారాన్ని రాజేశాయి. సభలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... రాజ్యాంగబద్ధమైన స్థానంలో ఉన్న స్పీకర్‌పై తాతా మధు వాడిన భాషను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ ఎమ్మెల్యేల తరపున స్పష్టం చేశారు.

**హైదరాబాద్,సెప్టెంబర్ 7 (సింగిడి)**

### 'సర్' గడువు మరోసారి

## పొడిగింపు

**అక్టోబర్ 7 వరకు పొడిగిస్తూ ఈసీ నిర్ణయం**

**నవంబర్ 9న తుది ఓటర్ల జాబితా విడుదల**

2